నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్ జోగులాంబగద్వాల్ నారాయణపేట వనపర్తి
17వ వసంతంలోకి
శనివారం 16 మార్చి 2024 పేజీలు 8

వార్త కథనంపై....

# రియల్ వ్యాపారుల్లో గుబులు..!

## - అక్రమాలు కాపాడుకునేందుకు పడరాని పాట్లు - నేతల చుట్టూ ప్రదక్షిణలు




**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తిలో రెచ్చిపోతున్న రియల్ మాఫియా అనే వార్త కథనం శుక్రవారం సూర్య దినపత్రికలో ప్రచురితమైన సంగతి పాఠకులకు తెలిసిందే. వార్తా కథనంపై రియల్ వ్యాపారుల్లో గుబులు మొదలైందని చెప్పవచ్చు. తమ అక్రమాలను కాపాడుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నట్లు తెలుస్తోంది. చేసేదేమీలేక కొందరు వ్యాపారులు నేతల చుట్టూ ప్రదక్షణలు చేస్తూ తమ బాగోతం బయటపడకుండ ఎలాగైనా కాపాడాలంటూ మొర పెట్టుకుంటున్నట్లు సమాచారం. గత ప్రభుత్వ హయాంలో చేసిన అక్రమాలు ఒక్కొక్కటి బయటపడితే పరిస్థితి ఏంటని చర్చించుకుంటున్నారు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అక్రమాలకు

మిగతా 2లో

# మా పిల్లల భవిష్యత్తు ఏం కావాలి...?



- సమయపాలన పాటించని టీచర్లు మాకొద్దు!
- ఉపాధ్యాయులు రాక ఆటలకే పరిమితమైన విద్యార్థులు
- తరగతి గదులను శుభ్రం చేస్తున్న విద్యార్థులు
- గంటలు ఆలస్యమైన పట్టించుకోరా
- అధికారులను ప్రశ్నిస్తున్న తల్లిదండ్రులు



**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని అయ్యవారిపల్లి కొత్తూరు వెలుగొమ్మల వేముల గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు సరైన సమయానికి రాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు చదువుకునే సమయంలో పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయుల కోసం ఎదురుచూస్తున్నారు మరి కొంతమంది విద్యార్థులు తరగతి గదులను శుభ్రం చేస్తున్నారు గమనించిన తల్లిదండ్రులు చదువుకునే సమయంలో స్కూల్ ఆవరణంలో ఆటలాడుతుండడం గమనించి విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు ఇంత సమయం అయినా ఉపాధ్యాయులు రాలేదని సమాధానం ఇవ్వడంతో తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.



2లో

నేడే నాగర్‌కర్నూల్‌కు

# ప్రధాని మోడీ రాక

- తొలిసారి ఈ గడ్డపై అడుగుపెడుతున్న మోడీ
- లక్షకుపైగా జనం తరలివచ్చేలా సభ ఏర్పాట్లు
- ఏర్పాట్లను పర్యవేక్షించిన నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీజేపి అభ్యర్థి భరత్, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత ప్రసాద్ మాట్లాడుతూ లోక్సభ ఎన్నికల సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర బిజెపి నిర్వహిస్తున్న విజయసంకల్ప సభకు ముఖ్యఅతిథిగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొననున్నారని నాగర్కర్నూల్ గడ్డపై అడుగుపెడుతున్న నరేంద్రమో డీకి మద్దతుగా గ్రామ గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని అన్నారు. నరేంద్ర మోడీని మూడోసారి ప్రధానమంత్రిగా చేయాలని ప్రజలు సిద్ధంగా ఉన్నారని రేపు ఉదయం 11 గంటలకు నరేంద్ర మోడీ ఇక్కడ సభ నుంచి మోడీ పార్లమెంట్ ఎన్నికల ఎన్నికల శంఖారావం పూరించనున్నారన్నారు. అయోధ్య రామునికి గుడి కట్టించిన మోడీని మూడోసారి ప్రధానమంత్రిగా చేయాలని ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మోడీ ప్రధానమంత్రి కావాలి మా నాగర్ కర్నూల్ పార్లమెంట్ నుంచి ఎంపీగా బిజెపి అభ్యర్థి అయిన నన్ను గెలిపించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాన్నారు. ఏవైనా పెండింగ్ పనులు మిగిలి ఉన్న వాటిని పూర్తి చేస్తానన్నారు. అదేవిధంగా ఈ జాతీయ రహదారి 167%ఎ% పనులు నడుస్తున్నాయి,అది కూడా కంప్లీట్ చేస్తామన్నారు. రెండోది గద్వాల్ మాచర్ల రైల్వే లైన్ ఉంది. అది కూడా ప్రపోజల్

మిగతా 2లో

ఎంపీగా గెలిపిస్తే ప్రజలకు

# సేవకుడిలా పనిచేస్తా

## - సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి



**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్:** పాలమూరు న్యా యయాత్రకు ప్రజలు చూ పించిన ప్రేమ, ఆప్యాయత, విశ్వాసాన్ని దృష్టిలో పెట్టుకొని కల్వకుర్తి నియో జకవర్గంలోని స్వగ్రామం శేరిఅప్పారెడ్డిపల్లిలో ఉన్న తన ఓటుతోపాటు భార్య ఆశ్లేష రెడ్డి ఓటును మహబూబ్నగర్ పట్టణానికి బదాలాయిం పు చేసుకున్నట్లు సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి నుంచి మహబూబ్నగర్‌కు ఓటు బదలాయించడానికి జిల్లా కేంద్రంలో అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం దరఖాస్తు అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రజల ఆదరణ, నమ్మకాన్ని మరిచిపోలేనని అన్నారు. పార్టీ కార్యకర్తలు నన్ను కంటికి రెప్పలా చూసుకుంటున్నారని, వారి రుణం తీర్చుకుంటానని తెలిపారు. మహబూబ్నగర్ లోక్ సభ నియోజకవర్గ ప్రజలు నన్ను ఆదరించి ఎంపీగా గెలిపిస్తే పూర్తి సమయాన్ని నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమానికి, ప్రజలకు కేటాయిస్తానని తెలిపారు. ఆయన వెంట టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎన్.వినోద్ కుమార్, జిల్లా మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్ తదితరులు ఉన్నారు.

# ఫీజులు కడితేనే.. హాల్ టికెట్




- విద్యార్థులపై ప్రైవేటు పాఠశాల తీవ్ర ఒత్తిడి
- మరో రెండు రోజుల్లో టెన్త్ పరీక్షలు

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** పదవ తరగతి పరీక్ష మరో రెండు రోజుల్లో ఉండటంతో జోగులాంబ గద్వాల జిల్లాలోని పలు ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు హాల్ టికెట్ చేత పట్టుకొని ఫీజుల వసూలుకు తెరలేపారు. గడువుదగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రైవేటు పాఠశాలలు విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నాయి. ట్యూషన్, రవాణా, ఇతర ఫీజులు చెల్లిస్తే తప్ప హాల్ టిక్కెట్ ఇచ్చేది లేదని దాబాయిస్తున్నాయి. దీంతో విద్యార్థుల్లో ఆందోళన పెరుగుతోంది. టెన్త్ పరీక్షల తర్వాత విద్యార్థులు పాఠశాలను విడిచి వెళ్తారని, అప్పుడు వసూలు చేయడం కష్టమని

మిగతా 2లో

**- ఫీజులు కట్టాల్సిందే..**

ప్రయివేటు పాఠశాలలు అంటే ఫీజులు కట్టాల్సిందే. లేదంటే ప్రైవేటు పాఠశాలలు నడపడం యాజమాన్యాలకు కష్టంగా మారుతుంది. ఫీజుల పేరుతో హాల్ టికెట్లు పెట్టుకుని వేధించడం సరైన పద్ధతే. ఇందులో మేము ఎలాంటి చర్యలు తీసుకోలేం.

**: ఎంఈఓ సురేష్**

## ఫీజులు కడితేనే.. హాల్ టికెట్

(మొదటిపేజీ తరువాయి)

యాజుమాన్యాలు భావిస్తున్నాయి. ఫలానా తేదీకల్లా మొత్తం ఫీజు చెల్లిస్తామని హాల్ టిక్కెట్ ఇవ్వాలని విద్యార్థుల తల్లిదండ్రులు మొరపెట్టుకున్నా పాఠశాలల యాజమాన్యాలు కనికరించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. రవాణా ఛార్జీలతో కలుపుకొని టెన్త్ క్లాస్ కు వేల రూపాయలు ఒక్కో విద్యార్థి నుండి వసూలు చేస్తున్నారు. ఇప్పటికే అప్పో సోప్పో చేసి 80 శాతం ఫీజులు చెల్లించారు. రూ.5 వెలు పెండింగ్ ఉన్నా ముక్కు పిండి వసూల్ చేసున్నారు. పరీక్షల వేల విద్యార్థులను ఫీజుల పేరిట వేధించడం సరికాదని, ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థులకు హాల్ టికెట్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## రియల్ వ్యాపారుల్లో గుబులు..!

(మొదటిపేజీ తరువాయి)

తావివ్వకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. గత పాలనలో జరిగిన అక్రమాలపై సీఎం రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు ఉక్కు పాదం మోపుతున్నారు, అక్రమాలకు అండగా కొందరు అధికారులు, గత ప్రభుత్వ నేతలు కూడా ఉన్నారని ఆరోపణలు బలంగా ఉన్నాయి, ఈ అక్రమ వెంచర్లపై మున్సిపల్ అధికారులు ఏ విధంగా చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## మా పిల్లల భవిష్యత్తు ఏం కావాలి..?

(మొదటిపేజీ తరువాయి)



గతంలో అనేకసార్లు ఉపాధ్యాయులు పాఠశాలకు సక్రమంగా రావడం లేదని వారి సొంత పనులు పూర్తి చేసుకున్నకే ఇష్టానుసారంగా చిట్టపు చూపుగా పాఠశాలకు వస్తున్నారని తెలిపారు. వేసవికాలం దృష్ట్యా ప్రభుత్వం ఒంటిపూట బడులు నిర్వహిస్తుండగా పాఠశాల ఉపాధ్యాయుల నిర్లక్ష్యంతో పరీక్షల సమయంలో విద్యార్థులకు ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షలకు అనుమతించారు మరి సమయానికి పాఠశాలకు రాని ఉపాధ్యాయులకు సమయపాలన వర్తించడానికి విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు పరీక్షల సమయంలో విద్యార్థుల చదువు వ్యర్థమయ్యేలా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు ఉపాధ్యాయుల తీరుపై మండిపడ్డారు ఉపాధ్యాయుల పనితీరును పర్యవేక్షించాల్సిన మండల ఎంఈఓ క్లస్టర్ హెచ్ఎంలు సిఆర్పిల పర్యవేక్షణ నామమాత్రంగానే ఉందని చెప్పవచ్చు ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నది నిరుపేద విద్యార్థులే కాబట్టి ఇప్పటికైనా విద్యాశాఖ జిల్లా అధికారులు స్పందించి ఉపాధ్యాయుల పనితీరును పర్యవేక్షించాలని నిరుపేదల విద్యార్థులకు అన్నమయ్య విద్యను అందించి అందించాలని ఆయా గ్రామాల ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## నేడే నాగర్‌కర్నూల్‌కు ప్రధాని మోడీ రాక

(మొదటిపేజీ తరువాయి)



నడుస్తుంది అది కూడా కంప్లీట్ చేయాలంటే కేంద్రానికి మరియు రాష్ట్రానికి వారిదిగా మేము ఉంటామని తెలిపారు. ఈ మధ్యకాలంలో గద్వాల్ టు డోర్నకల్ రైల్వే లైన్ కు కేంద్ర ప్రభుత్వం సర్వే కోసం 14 కోట్లు కేటాయించడం జరిగింది. రేపటి కార్యక్రమానికి మేము అనుకున్న దానికి అంటే ఎక్కువ మంది రావచ్చు గ్రామాల్లో అయోధ్య రాముని అక్షింతలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా వారంతట వారే వస్తారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ గారి మరియు నాగర్ కర్నూల్ పార్లమెంటు ప్రజల ఆశీస్సులతో తప్పకుండా గెలుస్తామన్న భీమాను వ్యక్తపరిచారు.

## ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని పైపాడు కి చెందిన కత్తెర సత్యనారాయణ భార్య సుజాత బాయ్ డయాలసిస్ తో బాధపడుతున్నారు. ఆమె ఆపరేషన్ కొరకు నాలుగు లక్షల రూపాయలు ఎల్ఓసిని శుక్రవారం అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఆమె భర్త అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించాలి

### - తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.నరసింహ



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా పరిధిలోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య, సెక్యూరిటీ ,పేషంట్ కేర్ , సూపర్వైజర్ కార్మికులకు దాదాపు 8 నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.నరసింహ డిమాండ్ చేశారు. తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు యం. నరసింహ, రాష్ట్ర కార్యదర్శి పి. సురేష్ లు శుక్రవారం హైదరాబాదులోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ జాయింట్ సెక్రెటరీ యం. శ్రీదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 నెలలుగా వేతనాలు చెల్లించకపోతే కార్మికుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆయన వాపోయారు. ఆసుపత్రుల పారిశుద్ధ్య నిర్వాణ కోసం ఎంపికైన వెంకటయ్య సెక్యూరిటీ సర్వీసెస్ ఏజెన్సీ ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా ఇష్టారాజ్యంగా వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ చెల్లిస్తున్నారని అన్నారు. ఆత్మకూరు, ఖిల్లా ఘణపూర్, వీపనగండ్ల సామాజిక ఆరోగ్య కేంద్రాల ఏజెన్సీ కాంట్రాక్టర్లు కేవలం కార్మికులకు రూ. 11000 వేతనం, రూ. 600 పిఎఫ్ చెల్లిస్తున్నారని, రేవల్లి ఆసుపత్రిలో కేవలం తొమ్మిది వేల వేతనం మాత్రమే ఇస్తున్నారని, కానీ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం రూ. 15600 లో పిఎఫ్ రూ. 3023 , ఈఎస్ఐ రూ. 484 పోను రూ. 12093 వేతనం చెల్లించాలని వైద్య విధాన పరిషత్ కమిషనర్ స్పష్టమైన ఆదేశాలతో కూడిన సర్కిలర్ ఇచ్చిన కాంట్రాక్టర్ పరిగణలోకి తీసుకోకుండా కార్మికుల వేతనాల్లో పీఎఫ్ ఈఎస్ఐల చెల్లింపులో భారీ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన వివరించారు. ఇప్పటికే అనేక పర్యాయాలు డీసిహెచ్ఎస్ జిల్లా కలెక్టర్ స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావడం జరిగిందని చర్యలు తీసుకోవాలని అనేక రూపాల్లో కార్మికులు ఆందోళనలు చేపట్టారని, అయినా కాంట్రాక్టర్ల అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వెయ్యలేకపోతున్నారని అన్నారు. కాంట్రాక్టర్ల అవినీతిపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ఏజెన్సీల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం




**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్థానిక మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణికి శాస్త్ర విభాగాధిపతి డా నర్సింహులు ఆధ్వర్యంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవమును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కళాశాలల ప్రధాన చార్యులు డా. షేక్ కలందర్ భాషా, ముఖ్య అతిథిగా ఆసరా రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేష్ గుప్తా పాల్గొన్నారు. ముందుగా సభాధ్యక్షులు కళాశాలల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు వినియోగదారులుగా తమ హక్కులను తెలుసుకోవడమే కాకుండా బాధ్యతతో కొనుగోళ్ళు, అమ్మకాలకు సంబంధించిన వ్యవహారాలను అవగాహన చేసుకోవాలని తెలిపారు. డా. నర్సింసులు మాట్లాడుతూ కొనుగోలు దారులు అందరూ వస్తువులను కొనుగోలు చేసేటపుడు సరియైన ధరను తెలుసుకోవడమే గాకుండా ఆ వస్తువుల యొక్క నాణ్యత, పరిమాణం కూడా తెలుసుకొని కొనుగోలు చేయాలని విచ్చారులకు తెలియజేశారు. ముఖ్య అతిథి వెంకటేష్ మాట్లాడుతూ వినియోగదారులు సమస్యలను పరిష్కరించుకొని నష్ట పరిహారమును పొందుటకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో వినియోగదారుల ఫోరమ్లు ఉన్నాయని, వాటిని సద్వినియోగము చేసుకోవలని చెప్పారు. డా. శివారెడ్డి మాట్లడుతూ ప్రపంచ వినియోగ -దారుల హక్కుల కొరకు పోరాటం చేసి విజయం సాధించిన వ్యక్తుల గురించి ఈ సందర్భంగా తెలియజేశారు. సైబర్ సెల్ తరుపున బి. రాజు మాట్లాడుతూ ఆన్లైన్ కొనుగోలు, అమ్మకాలలో జరిగే మోసాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. డి. శ్రీపతినాయుడు, డా. పి. లవీన మంజులత, మక్బూల్ అహ్మద్, కృష్ణమూర్తి, భరత్, నారాయణ, వెళ్ళ వెంకటేష్, ఆనంద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మున్నూరు కాపు సంఘం సభ్యులు



**గద్వాల మేజర్ న్యూస్ :** మున్నూరు కాపు వారికి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరు కాపులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కార్పొరేషన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రవికుమార్ అసెంబ్లీ ఎన్నికల ముందు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటుపై హామీ ఇవ్వడంతో మున్నూరుకావు సామాజిక వర్గం మద్దతుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వచ్చే పార్లమెంట్ ఎన్నికలోపు జరగబోయే రాష్ట్ర క్యాబినేట్ మీటింగ్ లో మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు పై స్పష్టతను ఇవ్వాలని మున్నూరుకాపు సంఘంజిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంసీ నల్లా రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటును విస్మరించిందన్నారు. ఎన్నో పర్యాయాలు ఉద్యమాలు చేసిన పోస్టుల కార్డు ఉద్యమం చేపట్టినప్పటికి గత పాలకులు కార్పొరేషన్ ఏర్పాటును పేడ చెవిన పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 54 శాతం ఉన్న బీసీలలో 24 శాతంగా ఉండి సుమారు 60 లక్షల జనాభా కలిగిన మున్నూరుకావు కుల బంధావులను ఆర్థికంగా విద్య,రాజకీయంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేయాలని మున్నూరుకాపు సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంసీ నల్లా రెడ్డి కోరారు. మున్నూరుకావు సంక్షేమం కోసం కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి జిల్లాకు రెండు ఎకరాల భూమితో పాటుగా అభివృద్ధికి 5 వేల కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు. మున్నూరుకావు పిల్లల విద్యాభివృద్ది కోసం ప్రతి మండలానికి వసతి గృహంను ఏర్పాటు చేయాలని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలో మున్నూరుకావు లకు సీటు కేటాయింపులో సముచిత స్థానం కల్పించాలని అన్నారు. ఎమ్మెల్సీ కేటగిరీలో నామినేటెడ్ పోస్టులు మున్నూరు కాపులకు ఇవ్వాలని తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని 132/33 కెవి విద్యుత్ ఉప కేంద్రంలో 80 ఎంవీఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ దగ్గర జంపర్లు మార్చడం కొరకు , హాట్ లైన్ వింగ్ సూచించిన మరమ్మతుల కారణంగా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ టీఎస్ఎస్పీడీసీఎల్ అనుమతితో శనివారము సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు వరకు విద్యుత్తు సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.వి. నాగేంద్ర కుమార్ , నరేంద్ర కుమార్ డివిజనల్ ఇంజనీర్లు తెలిపారు. వనపర్తి టౌన్ తో పాటు వనపర్తి, గోపాల్పేట, రేవల్లి, పానుగల్, పెబ్బేరు, పెద్దమందడి మండలాల్లోని గ్రామాలకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని, వ్యవసాయ, గృహ, వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులందరూ సహకరించాలని వారు కోరారు.

## రాజీనామా ఉపసంహరించుకున్న కౌన్సిలర్ పద్మ



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** బి.ఆర్.యస్ పార్టీలోనే కొన సాగుతానని కౌన్సిలర్ ద్యావర పద్మ శేఖర్ తెలిపారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, రావుల చంద్రశేఖర్ రెడ్డి అంటే నాకు ఎంతో అభిమానం అని, రావుల నాతో మాట్లాడుతూ నిరంజన్ రెడ్డి నాయకత్వంలో పని చేయాలని, భవిష్యత్తు ఉంటుందని నాకు నచ్చజెప్పడం, నిరంజన్ రెడ్డి ఎంతో ఆప్యాయతతో పిలిపించి మాట్లాడడం వల్ల బి.ఆర్. యస్ పార్టీలో కొనసాగాలని నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. నాకు సహకరించిన పి.రమేష్ గౌడ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, కౌన్సిలర్ బండారు, కృష్ణలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చొరవతో రెడ్యానాయక్ తాండలో సీసీ రోడ్డు



**నవాబ్‌పేట మేజర్ న్యూస్ :** నవాబ్‌పేట మండల పరిధిలోని బట్టోనిపల్లి తాండా గ్రామపంచాయతీ రెడ్యానాయక్ తాండలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సిసి రోడ్డను ప్రారంభం చేసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, తాండా నాయకులు మాట్లాడుతూ ఎంఎల్‌ఏ అనిరుద్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత పది సంవత్సరాల పాటు గత ప్రభుత్వం మాటల ప్రభుత్వం కానీ చేతల ప్రభుత్వం కాదు అని 10 సంవత్సరాలు గిరిజన తండాలను ఏమాత్రం పట్టించుకోలేదు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే తాండలను అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేసి అభివృద్ధికి కృషి చేస్తుందని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులను అభివృద్ధి చేసేందుకు సన్నాహాలు చేస్తుంది అని తెలిపారు. ఐదు సంవత్సరాలు సర్పంచిగా ఉండి గత ప్రభుత్వం నుండి అభివృద్ధి జరగలేదు కానీ ఇచ్చిన మాట ప్రకారం ఎంఎల్‌ఏ జనంపల్లి అనిరుద్ రెడ్డికి రెడ్యానాయక్ తాండ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాసు యాదవ్, మాన్య నాయక్, వెంకటయ్య యాదవ్, ఉప సర్పంచ్ నరసింహ చారి, తారాసింగ్, భగన్ నాయక్, సంతోష్ కుమార్, ఠాగూర్ నాయక్. శ్రీనివాస్ చారి. తావూయ్యమల్లేష్ నాయక్ పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సభను విజయవంతం చేయండి : జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి



**గోపాలపేట మేజర్‌న్యూస్:** శనివారం నాడునాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని వనపర్తి జిల్లా జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి విలేకరులతో తెలిపారు శు క్రవారం గోపాల్పేట మండలకేంద్రంలో ఎంపీపీ కార్యాల యంలో మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రతిఒక్కరూ బహిరంగసభకు హాజరైసభను విజయవం తం చేయాలని కోరారు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మద్దతు తెలపాలని రాబోయే కాలంలో మంచి భవిష్యత్తు ఉందని కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే ఉపాధి అవకాశాలుపెరుగుతాయని తెలిపారు అన్ని వర్గాల వారికి ఉపయోగపడే విధంగా గ్యాస్ సిలిండర్‌కు వందరూపాయలు తగ్గించ డం డీజిల్ పెట్రోల్ కు రెండు రూపాయల తగ్గించడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మంద భార్గవి ఉన్నారు.

## విద్యుత్ సిబ్బంది ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం




**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని 33/11 కెవి సబ్ స్టేషన్ ఆవరణలో విద్యుత్ సిబ్బంది ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారం భించిన విద్యుత్ ఏడి సంతోష్ కుమార్, కౌకుంట్ల ఏఈ సోఫిన్ ఫిర్దోస్, విద్యుత్ చింతకుంట ఏ ఈ సురేష్ మరియు సబ్ ఇంజనీర్ నవీద్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఎండలు విపరీతంగా ఉన్న కారణంగా వేసవికాలం పూర్తయ్యే వరకు చలివేంద్రంతో ప్రతిరోజు స్వచ్ఛమైన తాగునీటిని అందించుతునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల లైన్మెన్లు, ఆపరేటర్లు, కుమ్మరి నరసింహులు, రవీందర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, ఎండి ఖలీల్, రాము, సంతోష్, శ్రీశైలం, సూరి ,సాయి, సురేష్, ధర్మయ్య, కరెంట్ రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టి కార్పొరేషన్‌కి సంత్ సేవాలాల్ పేరు ఖరారుపై హర్షణీయం

### - సేవాలాల్ సేనా జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా ప్రేమ్ కుమార్ నాయక్



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** ఎస్టీ కార్పొరేషన్ కు సంత్ సేవాలాల్ పేరు ఖరారు చేయడం హర్షించదగ్గ విషయం అని మహబూబ్ నగర్ జిల్లా సేవాలాల్ సేన ఉపాధ్యక్షులు లావుడియా ప్రేమ్ కుమార్ నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యవస్థాపక అద్యక్షులు భూక్య సంజీవ్ నాయక్,అద్యక్షులు ఆంగోతు రాంబాబు నాయక్ ఆద్వర్యంలో గత శాసనసభ ఎన్నికల ముందు గిరిజన డిక్లరేషన్ పేరుతో రాష్ట్రంలో అన్ని పార్టీలకు కలిసి రాష్ట్ర,వివిధ జిల్లాల సేవాలాల్ సేనా నాయకులు గిరిజనులకు ఉన్న సమస్యలపై విరోచితమైన పోరాటం చేస్తూ గిరిజన డిక్లరేషన్ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగానే గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రభుత్వం వచ్చాక నెరవేరుస్తున్నందుకు కాంగ్రెస్ పార్టీకి ఎల్.ప్రేమ్ కుమార్ నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లాలోని నవాబుపేట మండలంలో కొల్లూరు గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా గుర్తించాలని గిరిజన డిక్లరేషన్లో పెట్టినాము అలాగే ప్రతి గిరిజన తండాలో అంగన్వాడీ కేంద్రాలను ఉండేటట్టు ఎర్పాటు చెయ్యాలని,నూతన గ్రామ పంచాయతీలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని,ప్రతి తండాల్లో సేవాలాల్,మరెమ్మ యాడి దేవాలయాలను ఎర్పాటు చేసి, దేవాలయ పూజారికి 25,000 నెలసరి వేతనాన్ని ఇవ్వాలని గిరిజనుల డిక్లరేషన్లో పేర్కొన్నాము. వాటన్నింటిని త్వరలోనే పరిష్కరించి గిరిజన జాతికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఉన్న కౌలు రైతులను ఆదుకోవాలని భూమి ఉన్న రైతుకి రైతు భీమా మరియు రైతు బంధు వస్తుంది కానీ భూమిలేని రైతుకు ఆ రెండు రావడం లేదు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి కౌలు రైతుదారులకు రైతు బీమా పథకం కింద వారికి న్యాయం చేయాలని తెలిపారు. సేవాలాల్ సేన పోరాటం ఫలితంగా ప్రత్యేక సంత్ సేవాలాల్ ఎస్టి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల మా బంజారా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.

## సేవాలల్ మహారాజ్ లంబాడీ కార్పొరేషన్ ఎర్పాటు పట్ల హర్షం

### - యువజన కాంగ్రెస్ అచ్చంపేట తాలూక ఉపాధ్యక్షులు శ్రీనివాస్ నాయక్



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో లంబాడీ సామాజిక వర్గం ఏళ్ల తరబడి చేసిన పోరాటాల ఫలితంగా తెలంగాణ సేవాలాల్ మహారాజ్ లంబాడీ కార్పొరేషన్ ను కాంగ్రెస్ ప్రభుత్వం ఎర్పాటు చేయటం పట్ల యువజన కాంగ్రెస్ అచ్చంపేట తాలూకా ఉపాధ్యక్షులు మూడవత్ శ్రీనివాస్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు సంత్ సేవలాల్ మహారాజ్ లంబాడీ కార్పొరేషన్ ఎర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సేవాలల్ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్పొరేషన్ ఎర్పాటు చేయటం ద్వారా తెలంగాణలో వెనుక బడిన లంబాడీ సామాజిక వర్గ%శీ% అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు ఉపయోగ పడుతుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా అమలు చేస్తోందని ఆశాభావం వ్యక్తంచేశారు.

## వాల్మీకి బోయల సంక్షేమానికి 500 కోట్లు కేటాయించాలి




**మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్ర సంఘం కార్యాలయంలో శుక్రవారం బోయ వాల్మీకుల సమావేశం తెలంగాణ వాల్మీకి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కప్పెట్ట నరసింహ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు అడ్వకేట్ బి.కురుమయ్య, రాష్ట్ర కార్యదర్శి ఎర్ర నరసింహ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి కులవృత్తి లేని వాల్మీకి బోయలకు వెంటనే కార్పొరేషన్ ను ఏర్పాటుచేయాలన్నారు. పాలకమండలి నియమించి ప్రభుత్వం వెంటనే 500 కోట్లు నిధులు కేటాయించేయాలన్నారు. బోయల సంక్షేమానికి పెద్దపీట వేసి ఆదుకోవాలని ఆర్థికంగా చితికిన జీవితాల్లో వెలుతురు నింపాలని విద్య ఉద్యోగ వైద్య రాజకీయ రంగాలలో బోయ వాల్మీకులకు సమచిత స్థానం కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రికీ విన్నవించుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నామన్నారు. బోయల ప్రధాన డిమాండ్ ఎన్నో సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న మా వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా డాక్టర్ చెల్లప్ప కమిషన్ రిపోర్ట్ ఆధారంగా అసెంబ్లీలో ఏకపక్షంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపించేయాలన్నారు. వాల్మీకి బోయల ఎస్టీ పునరుద్ధరణ జాబితాలో చేర్పించి వాల్మీకి బోయల చిరకాల కల నెరవేర్చాలని తెలియజేసుకుంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లుగా బోయ వాల్మీకులను విస్మరించి ఎమ్మెల్సీ స్థానాన్నికేటాయిస్తామని చెప్పి మోసం చేసిందని తెలియపరుస్తూ రాజ్యాంగ బద్దంగా వేసిన చెల్లప్ప కమిషన్ రిపోర్ట్ కు వ్యతిరేకంగా తప్పుడు తీర్మానాలు చేసి. కేంద్రానికి పంపించి ఎస్టీల్లో చేర్చకుండా మోసం చేసిందన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల జనాభా కలిగి ఉన్నత మకు ఉమ్మడి జిల్లా లో ఆరు లక్షల తదుపరి కార్యచరణ గురించి ఆదివారం ఉదయం 10 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వాల్మీకి బోయలు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ముఖ్యమైన వాల్మీకి బోయ రాష్ట్ర పతాది కారుల సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని కార్యాచరణ ప్రారంభిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సతీష్ కుమార్, జిల్లా వాల్మీకి యువసేన అధ్యక్షులు కావలి దుర్గాప్రసాద్, పట్టణ అధ్యక్షుడు బోయ నాగరాజు మరియు కార్యనిర్వాహక అధ్యక్షుడు బోయ సత్యం ఉద్యోగ నాయకులు జయరాం పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు

### - ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు 20 బారికెడ్స్‌ను అందజేసిన కాసం ఫ్యాషన్ షోరూం యాజమాన్యం




**గద్వాల్ మేజర్‌న్యూస్:** గద్వాల్ జిల్లా కేంద్రంలో ప్రజారవాణకు ఏలాంటి ఆటంకాలు లేకుండా ట్రాఫిక్ ను నియంత్రించేందుకు మరిన్ని చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్, ఐపీఎస్ తెలిపారు. జిల్లా కేంద్రంలో రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్ క్రమబద్దీకరణకు, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవటం జరుగుతుందని అన్నారు. పబ్లిక్ సర్వీస్ లో బాగంగా ట్రాఫిక్ పోలీస్ విభాగానికి కాసం ఫ్యాషన్ షోరూం వారు ముందుకూ వచ్చి 20 ట్రాఫిక్ బారికెడ్స్‌ను అందించడం అభినందనీయం అనీ, ట్రాఫిక్ ను నియంత్రించడం లో బాగంగా ట్రాఫిక్ మల్లింపునకు, వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ట్రాఫిక్ పోలీస్ విభాగానికి బారికెడ్స్ ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. అలాగే జిల్లాలో నేర నియంత్రణకు, నేర చెదనకు ఎంతగానో ఉపయోగ పడే సీసీ కెమెరాలను మరిన్ని ఏర్పాటు చేసుకునేందుకు ప్రజలు ముందుకు రావలసిన అవసరం ఉందని అన్నారు. జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణలో బాగంగా సీసీ కెమెరాలు ఎర్పాటు చేసి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్న పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసందానించడం జరిగిందని శాంతిభద్రతలకు సంబందించిన నిఘా, భద్రతను పర్యవేక్షించడంతో పాటు ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించిన వారికి సీసీ కెమెరాలతో ఆటోమేటిక్ చలాన్లు విధించడం జరుగుతుందని కావున వాహన దారులు ట్రాఫిక్ ఉల్లంఘన చేసి విలువైన డబ్బును వృధా చేసుకోవడమే కాకుండ రోడ్డు ప్రమాదాలకు గురి కావద్దని, అందరూ కూడా ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. ట్రాఫిక్ ఉల్లంఘించిన వారికి ఆటోమేటిక్ జరిమానాలు జనరేట్ అవుతాయి కావున ట్రిపుల్ రైడింగ్‌లో పిల్లలను తీసుకపోతున్నామ, బంధువులను తీసుకపోతున్నామ, ఇతరులను తీసుకపోతున్నామ అనే దానికి మినహాయింపు ఉండదనే విషయాన్ని వాహనదారులు గ్రహించాలని జిల్లా ఎస్పీ అన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని, ట్రిపుల్ రైడింగ్ డ్రైవింగ్‌లో నిర్లక్ష్యం చేయవద్దని తెలియజేశారు. వాహనదారులు నో హెల్మెట్, సెల్ ఫోన్ వాడకం, ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణించడం, రాంగ్‌రూట్ డ్రైవింగ్ మొదలైన వివిధ ట్రాఫిక్ ఉల్లంఘనలను వంటి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి రోడ్డు ప్రమాదాలకు గురై శిక్షలకు గురికావద్దని వాహనదారులకు ఎస్పీ సూచించారు.

## విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### - రాష్ట్ర నాయకులు సత్యనారాయణ చారి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర నాయకులు సత్యనారాయణ చారి పేర్కొన్నారు. జిల్లావిశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం రాష్ట్ర నాయకులు సత్యనారాయణ చారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు పరమేశ్వరా చారి హాజర య్యారు. వారు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ జాతికి గత టిఆర్ఎస్ ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని, 250 కోట్లు బడ్జెట్ రిలీజ్ చేస్తామని చెప్పి ఏ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు మొన్న జరిగిన ఎలక్షన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందు రేవంత్‌రెడ్డిని కలిసివినతిపత్రంఇచ్చిన సందర్భంలో మీ విశ్వబ్రాహ్మణులకు ఖచ్చితంగా కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని మాట ఇవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే విశ్వబ్రాహ్మణ జాతికి న్యాయం జరుగుతుందని ఆలోచనలో కాంగ్రెస్కు సపోర్ట్ చేయడం జరిగింద న్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మిగతా వారికి కార్పోరేషన్ ఏర్పాటు చేస్తున్నారు కానీ విశ్వబ్రాహ్మణ జాతికి నేటి వరకు విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసే ప్రస్తావన సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించకపోవడం బాధాకరమైన విషయమన్నారు. విశ్వబ్రాహ్మణ జాతిలో ఉండే పంచ వృత్తుల వారికి కులవృత్తులను నడవక చాలా ఇబ్బందుల్లో ఉన్నారని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి విశ్వబ్రాహ్మణ జాతిని గుర్తించి విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మనయాచారి సత్యనారాయణ చారి, విష్ణు చారి, మురళీధర్ ఆచారి, శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : ఎంపీపీ సంధ్య



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గ్రామాల్లో మంచినీటి ఎద్దడి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఎంపిటిసిలకు ఎంపీపీ సంధ్య సూచించారు శు క్రవారం మండలకేంద్రంలో మండలసర్వసభ సమావేశంలో ఆమె మాట్లాడారు వేసవికాలంలో గ్రామాలు మంచినీటి ఎద్దడి ఏర్పడుతుందని అధికారులు చొరవ తీసుకొని చర్యలు తీసుకోవాల ఆమె కోరారు అనంతరం సమావేశం ఎన్నికల కోడ్ సందర్భంగా ఆ అధికారులు నివేదికల చదివి వినిపించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ తాసిల్దార్ శ్రీనివాసులు ఎంపీపీ చంద్రశేఖర్ కోఆప్షన్ సభ్యుడు మతిన్ అన్ని శాఖల అధికారులు తదితరులున్నారు.

## దేశ భవిష్యత్తు - తరగతి గదిలో రూపుదిద్దుకుంటుంది

### - పాలమూరు ఎబివిపిజిల్లా కన్వీనర్ సతీష్



**మహబూబ్‌నగర్ విద్యావి భాగం మేజర్‌న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) పాలమూరు జిల్లా కేంద్రంలో శుక్రవారం అఖిలభారత పిలుపుమేరకు పరిసర్ చలో అభియాన్ కార్యక్రమం పాలమూరు జిల్లా కేంద్రంలోని వాసవి డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. కార్యక్రమనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.వేణు పాల్గొన్నారు. డా వెను మాట్లాడుతూ, విద్యార్థులు సమయాన్ని కళాశా ల తరగతి గదిలోనే గడపాలని, దీని ద్వారానే విషయపరిజ్ఞానాన్ని సంపాదిం చవచ్చుని ప్రతిరోజుకళాశాలకు హాజరుకావాలని అన్నారు. కళాశాలలో బహుళ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి అవకాశం ఉంటుందనీ కళాశాలకి ప్రతి రోజులు రావడం వలన సమాజం లో జరిగే విషయాలను, కానీ అదేవిదంగా విద్యార్థులకు, లెక్చరర్స్‌కి మంచి స్నేహ బంధంతో పాటు భవిష్యత్తులో ఎలా ఉండాలన్నారు. దేశ భవిష్యత్తు అంతా తరగతిగదుల్లో రూపుదిద్దుకుంటుందన్న మహనీయుల మాటలను వారు విద్యార్థులకు సూచించారు. ప్రతివిద్యార్థి కళాశాల యొక్క గొప్పతనాన్ని తెలుసుకొని ఎక్కువ సమయాన్ని కళాశాలకు కేటాయించి విద్యార్థులు సర్వతోముఖ అభివృద్ధి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివ, సిద్దు, శివరాం,లక్ష్మి,బలరాం, అమర్,మహేష్, అక్షయ, శ్రీధర్ పాల్గొన్నారు.

# ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

### - సి.పి.ఐ.రాష్ట కార్యదర్శి వర్గ సభ్యుడు బాలనరసింహ




**నాగర్‌కర్నూల్. మేజర్‌న్యూస్:** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాగర్‌కర్నూల్ జిల్లాసమితి సమావేశం సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఎం బాల నరసింహ హాజరయ్యారు సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ఉండే దళితులు ఆదివాసులు గిరిజనులకు ప్రభుత్వమే సొంత స్థలాలు ఇచ్చి ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి ఇవ్వాలని, గత ప్రభుత్వం లో మోసం చేసినట్టుగా కాకుండా అసలైన లబ్ధిదారులను గుర్తించి ఇళ్లను పూర్తిగా నిర్మాణం చేసి ఇవ్వాలనిఅదేవిధంగా గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తెలంగాణ ప్రాంతంలో ఉండే కూలీలు ఇతర రాష్ట్రాలకు వలస పోకుండా సొంత గ్రామంలోని పనులను కల్పించాలి రోజువారి వేతనం 600 రూపాయలు దినసరి కూలి పని ప్రదేశాలలో మంచినీటి వసతులు, ఎంటులు, పారలు, గడ్డపారలు, తట్టలు పనిచేసిన వారం రోజులకే కూలి డబ్బులను అకౌంట్లో జమ చేయాలనిగ్రామీణ ప్రాంతాలలో ప్రతి గ్రామ పంచాయతీకి ప్రైమరీ హెల్త్ సెంటర్ ఎంబిబిఎస్ చేసినటువంటి డాక్టర్లను నియమించాలి పని దగ్గర ఏదైనా ప్రమాదశాత్తు ప్రమాదాలు జరుగుతే వారికి ప్రమాద బీమా కల్పించాలని ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వార్త వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోల ఏసయ్య, జిల్లా అధ్యక్షులు వి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటయ్య , జిల్లా సహాయ కార్యదర్శి మద్దిలేటి, కార్యవర్గ సభ్యులు కరీం, రామయ్య, గోవిందు, బాల పీరు ఇతరులు పాల్గొన్నారు.

# మోసాల పట్ల అప్రమత్తత అవసరం

### - బి. రవికుమార్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్




**వనపర్తి రూరల్, మేజర్‌న్యూస్:** సమాజంలో జరుగుతున్న మోసాల పట్ల పౌరులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా వుందని వనపర్తి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి.రవికుమార్ అన్నారు. శుక్రవారం వనపర్తి మండలం చిమన గుంటపల్లిలో ప్రపంచవినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని" పురస్కరించుకొని లోక్‌అదాలత్ సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే బావి భారత పౌరులైన తమ పిల్లలను విద్యాబుద్ధులు నేర్పించి ఉత్తములుగా తీర్చి దిద్దేందుకు కృషి చేయాలన్నారు. దొంగతనాలు, అమ్మాయిల అపహరణల వేధింపులు, ఆస్తులు వంటి అంశాల పట్ల తగిన చొరవ చూపి సమాజహీత కార్యక్రమాలకు పూనుకోవాలన్నారు. ఈ సందర్భంగా రూరల్ పోలీసు స్టేషన్ ఎస్ఐ జలంధర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో శాంతి భద్రతల విషయంలో పోలీసు శాఖ సిబ్బందికి సహకరించాలన్నారు. మైనర్ పిల్లలు వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని దానివల్ల ఎన్నో అనర్థాలు జరిగే ప్రమాదం ఉందన్నారు. న్యాయవాది అంజనేయులు మాట్లాడుతూ వినియోగదారులు సేవలు పొందేటపుడు నాణ్యత, ఉండేలా చూడాలని రశీదును తప్పకుండా పొందాలని వస్తువుల కొనుగోలు విషయంలో మోసపోతే వినియోగదారుల ఫోరంను ఆశ్రయిస్తే న్యాయం జరుగుతుందన్నారు. న్యాయవాది తిరుపతయ్య మాట్లాడుతూ సీనియర్ (వయోవృద్ధులు) సిటిజన్లు తమ ఆస్తి పాస్తుల విషయంలో రెవెన్యూ అధికారులను సంప్రదించి న్యాయం పొందవచ్చన్నారు. సదస్సులో న్యాయవాదులు ఉత్తరయ్య, కృష్ణయ్య. నరేందర్ బాబు, తిరుపతయ్య, అంజనేయులు, ఎంపీడీవో సుదర్శన్ , ఎంపిటీసీ ధర్మశాస్త్రి, మాజీ సర్పంచ్ రామకృష్ణ, శంకర్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలి

### - బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయతి విజయ్ కుమార్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లా పర్యటనకు వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ సభలో పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ప్రకటించాలని డిమాండ్ చేశారు, పది సంవత్సరాలు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పాలమూరుకు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలన్నారు, ఉత్తరాది రాష్ట్రాలకు ఇస్తున్న నిధులు, దక్షిణాది రాష్ట్రాలకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు, పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి మళ్లీ మోడీ రావాలని కోరుకోవడం విడ్డూరంగా ఉందన్నారు, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఇప్పటివరకు కూడా నెరవేర్చలేదని విమర్శించారు, మూడు నెలల ముందు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా అమలు చేసిందన్నారు, బిజెపికి, బీఆర్ఎస్ కు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని మండిపడ్డారు, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే ప్రజలు పట్టం కడతారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# ఆధారాలు ఉంటే చూపించండి

### - తప్పుడు ఆరోపణలు చేస్తే పరువు నష్టం దావా వేస్తా

### - క్లాస్ వన్ కాంట్రాక్టర్, జిల్లా సగర సంఘం అధ్యక్షులు తిరుపతయ్య సాగర్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో డబ్బులు ఇచ్చామంటూ తప్పుడు ఆరోపణలు చేసి జిల్లా పోలీసు అధికారికి ఫిర్యాదు చేసిన వారిపై పరువు నష్టం దావా కేసు వేస్తానని వనపర్తి జిల్లా సగర సంగం అధ్యక్షులు తిరుపతయ్య సాగర్ అన్నారు. శుక్రవారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పలు జిల్లాల్లో క్లాస్ వన్ గ్రేడ్ కాంట్రాక్టర్ లైసెన్స్ కలిగి ఉన్న తిరుపతయ్య సాగర్ వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టేందుకు టెండర్ రావడం జరిగిందన్నారు. ఈ టెండర్ ఇండ్లకు సంబంధించినవి అన్నిటిని పురోగతిలో పెడుతూ ఉంటే కొందరు పడి రాక.. నాపై అక్రమ ఆగడాలకు తెర లేపారని ఆయన ఆరోపించారు. ఇండ్లలో అవకతవకలుంటే ప్రశ్నించాలి కానీ నిజాలు తెలుసుకోకుండా నాపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడం సరికాదన్నారు. 20 ఇండ్లకు నిర్మాణానికి గాను ఒక కోటి 80 వేల రూపాయలు వ్యయంతో టెండర్ రావడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 75 లక్షలు పెట్టి కట్టడం జరిగిందని కానీ ఇండ్ల పైన ప్రభుత్వపరంగా ఏ లబ్ధి జరగలేదని తెలిపారు. కానీ కొందరు వ్యక్తులు తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ పత్రికలలో రెండు కోట్ల 80 లక్షల అవినీతి చేశారంటూ వార్తలు ప్రచురించడమే కాకుండా వనపర్తి జిల్లా పోలీస్ అధికారి ఫిర్యాదు చేశారు. ఇట్టి విషయంపై పోలీసు అధికారులకు వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చిందని పలు జిల్లాల్లో క్లాస్ వన్ గ్రేడ్ కాంట్రాక్టర్ లైసెన్స్ కలిగి ఉన్న తనపై తప్పుడు ఆరోపణలు చేసి తన వృత్తికి ఆటంకం కలిగించి మానసిక క్షోభకు గురిచేసిన వ్యక్తులపై పరువు నష్టం దావా కేసు వేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య సలహాదారులు ఆర్బి ఆంజనేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుకా సత్యం సాగర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చీర్ల విష్ణు సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సత్యనారాయణ సాగర్, జిల్లా ఉపాధ్యక్షులు చీర్ల జనార్ధన్ సాగర్, మరికుంట చంద్రయుడు సాగర్, పెబ్బేరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణా కేంద్రాలను ఉపయోగించుకుని జీవనోపాధి పొందాలి

### - జిల్లా సంక్షేమ అధికారి నర్సింహ రావు




**మక్తల్, మేజర్‌న్యూస్:** జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో,బేటీ పడావో పథకం అమలులో భాగంగా మక్తల్ మండలంలోని ఉచిత కంప్యూటర్ శిక్షణా కేంద్రం, ఉచిత టైలరింగ్ శిక్షణా కేంద్రాలను జిల్లా సంక్షేమ అధికారి సందర్శించారు.అనంతరం జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు మాట్లాడుతూ శిక్షణ కేంద్రాలను ఉపయోగించుకొని జీవనోపాధిని మెరుగుపరుచుకోవాలని, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో యుక్త వయసు బాలికలకు ఉచిత కంప్యూటర్, టైలరింగ్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓ సరోజిని, జిల్లా కోఆర్డినేటర్ నర్సిములు, జెండర్ స్పెషలిస్ట్ అనిత, నరసింహ, కెరీర్ అడ్వాన్స్ మెంట్ కౌన్సెలింగ్ సెంటర్ నిర్వాహకురాలు రేణుక పాల్గొన్నారు.

## ముదిరాజ్, కార్పోరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయం

### - కాంగ్రేస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ అంతయ్య



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయిన 100 రోజుల్లో ముదిరాజ్, బీసీ ఉప కులాల కార్పోరేషన్ లు ఏర్పాటు చేయడం హర్షణీయం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు అమ్మాపూర్ మాజీ సర్పంచ్ అంతయ్య ఆనందం వ్యక్తం చేశారు.ముదిరాజ్ బీసీ ఉపకులాల కార్పోరేషన్ లు ఏర్పాటు ద్వారా ఉప కులాలు ఎంతో అభివృద్ధి చెందుతారు అని అన్నారు. ముదిరాజ్‌ల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అడవి సత్యరం గ్రామంలో ఎంపీపీ పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. హెచ్‌ఎం గా సాయికుమార్ ,ఎంఈఓ గా నవీన్ కుమార్ టీచర్లుగా నవీన్, భానుప్రియ, అనూష, ప్రియాంక, పరుశరాం, నవీన్, శివరాం సుహాసిని, శ్రీమన్నారాయణ టీచర్లుగా బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం గోవర్ధన్, టీచర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్పీ గెలుపుకోసం కలసికట్టుగా కృషి చేద్దాం

### - ఎంపీ అభ్యర్థిగా ఆర్ఎస్ నీ ప్రకటించడాన్ని స్వాగతిస్తున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తిటౌన్, మేజర్‌న్యూస్:** బీఎస్పీ బిఆర్ఎస్ పొత్తులో భాగంగా నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నానని, ఆర్ఎస్పీ గెలుపుకోసం కలసికట్టుగా కృషి చేద్దామని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి హక్కులు కాపాడుకోవడానికి బీఎస్పీ, బిఆర్ఎస్ పొత్తు పెట్టుకున్నట్లు తెలిపారు. వందరోజుల కాంగ్రెస్ అసమర్థ పాలనను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్దాం అని సూచించారు. ఇప్పటికే రుణమాఫీ ఆటకెక్కిందని రైతు భరోసా నిలిచిపోయిందన్నారు. మహిళలకు నెలకు 2500, నిరుద్యోగులకు 4వేల భృతి పథకాల ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. కెసిఆర్ ప్రభుత్వం భర్తీ చేసిన 30 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలు అందజేసి తామే ఇచ్చినట్లు కాంగ్రెస్ గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రుల మధ్య సమన్వయం లేదని అంతర్గత కలహాలతో కాంగ్రెస్ సతమవుతున్నదని విమర్శించారు. పదేళ్లలో పచ్చబడ్డ పాలమూరు మళ్లీ బీడు భూములతో దర్శనమిస్తుందని, కాంగ్రెస్ తెచ్చిన ఈ మార్పులను గడపగడపకు తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని కోరారు. నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి




**గండీడ్ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం గండీడ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మాధవి అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో త్రాగునీటి సమస్యను తీర్చేందుకు ఎమ్మెల్యే నిధులనుండి ఉమ్మడి గండీడ్ మండలానికి 66 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, ఇల్లు లేని వారికి ఇండ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.గ్రామానికి కోటి రూపాయల చొప్పున గ్రామంలో ప్రతి మహిళల స్వయం సహాయక సంఘాలకు 10 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి వారి అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడుతుంది అని తెలిపారు.16 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు.త్వరలో పరిగి బస్ డిపోకు 17 కొత్త బస్సులను తీసుకువచ్చి బస్సులు లేక ఇబ్బందులు పడుతున్న గ్రామాలను దృష్టిలో పెట్టుకొని ఆయారూట్లలో బస్సులు నడపనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవి,జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, మహమ్మదాబాద్, గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఎమ్.నారాయణ, జితేందర్ రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీడీవో దేవన్న,ఎంపీఓ శంకర్ నాయక్,పంచాయతీ రాజ్ ఏఈ రాబర్ట్, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రపంచ వినియోగదారుల దినోత్సవం



**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎంఎఎల్‌డి ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ప్రపంచవినియోగదారుల దినోత్సవం శుక్రవారంఘనంగా నిర్వహించారు. ఆస్రా తెలంగాణ ప్రెసిడెంట్ వెంకటేష్ మాట్లాడుతూ హక్కులు, బాధ్యతలు నాణ్యానికి రెండు వైపులా, సమానముగా ఉంటాయని, బాధ్యతలను నిర్వర్తించేవాడే హక్కులను పొందగలుగుతాడని వివరించారు. ఎంఎఎల్‌డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కలందర్ భాష మాట్లాడుతూ మోసపూరిత వ్యాపార ప్రకటనలు, అంతర్జాలంలో ఉండే బెట్టింగ్ యాప్స్ వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఆస్రా గద్వాల్ ప్రెసిడెంట్ రంగు భరత్ మాట్లాడుతూ ప్రశ్నించే తత్వం అలవర్చుకున్నప్పుడే ప్రతి మనిషి సంపూర్ణ వినియోగదారుడు కాగలడని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమ నిర్వాహకుడు కళాశాల కామర్స్ హెచ్ ఓ డి నరసింహులు చట్టంలోని నూతన పోకడలను, ఇతర చట్టాలతో పోల్చినప్పుడు ఈ చట్టం ఎలా మెరుగైనదో విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆస్రా వైస్ ప్రెసిడెంట్ జగదీష్, జనరల్ సెక్రెటరీ ఎన్ రవి జాయింట్ సెక్రెటరీ ఎం మహేష్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, కళాశాల స్టాఫ్ పాల్గొన్నారు.

## డిజిటలైసెషన్ పై అప్రమత్తత అవసరం




**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** శుక్రవారం ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర విభాగం మరియు వినియోగదారుల హక్కుల పరిరక్షణ మండలి మహబూబ్నగర్ వారి సమన్వయంతోఅంతర్జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయకుమార్ మాట్లాడుతూ ప్రస్తుత డిజిటలైజేషన్ సమాజంలో వినియోగదారుడు జాగ్రత్తతో వ్యవహ రించాలని, ప్రతి వినియోగదారుడు తన బాధ్యతలను తెలుసుకొని ప్రశ్నించే ధోరణి కలిగి ఉన్నంతవరకు మార్కెట్లో ఎదురయ్యే మోసపూరిత చర్యలకు గురికాకుండా ఉన్నత సమాజ నిర్మాణానికి సంఘటితంగా కృషి చేసే సామర్థ్యాన్ని అలవర్చుకోవాలని తెలియజేశారు. ముఖ్యఅతిథిగా జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం కన్వీనర్ పి బాల్ లింగయ్య మాట్లాడుతూ, వినియోగదారుల పరిరక్షణ చట్టం ఏర్పాటు మరియు ప్రాముఖ్యత గురించి కెనడా దేశం నుంచి ఏర్పాటు కాబడి కాలానుగుణంగా ఐక్యరాజ్యసమితి ద్వారా ప్రత్యేక చట్టం రూపొందించబడింది. ప్రతి వినియోగదారుడు ప్రశ్నించే తత్వం కలిగి ఉండాలి, వస్తువు కొనుగోలు చేయునప్పుడు ధర, రసీదు, అంతిమ తేదీ మొదలగు విషయాలలో జాగ్రత్తగా వహిస్తే ఉత్తమ వినియోగ సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది ఒక పైసా పొదుపు చేస్తే ఒక పైసా సంపాదించినట్టే అని అభిప్రాయపడ్డారు. వినియోగదారుల అవగాహన పరిరక్షణ, సంరక్షణ కమిటీ అధ్యక్షుడు ఆడమ్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు భవిష్య వినియోగదారుడుగా రూపొందుతారని వినియోగదారుడు రక్షణలో ఎదురయ్యే ఎన్నో సంఘటనలను నిజ జీవిత సంఘటన విద్యార్థులకు తెలియజేశారు. వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ బి నాగలక్ష్మి, వాసంతి, అకాడమిక్ కోఆర్డినేటర్ ఆర్.లావణ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు బహుమతులు ప్రధానం చేశారు.

## నారాయణపేట జిల్లాలో మూడు ఉచిత డీఎస్సీ, టెట్, శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### - పాలమూరు పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి రుద్ర సంద్రం రామలింగం



**మక్తల్,మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నారాయణ పేట జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో మక్తల్ నారాయణపేట్ కొడంగల్ లో మూడు డి.యస్.సి , టెట్ పరీక్ష ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నారాయణపేట జిల్లా వెనుకబడ్డ ప్రాంతంలో అనేకమంది విద్యార్థులు హైదరాబాద్ కు వెళ్లి కోచింగ్ సెంటర్లు డబ్బులు కట్టి చదివే పరిస్థితిలో లేనందున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి జిల్లాలో ఈ మూడు నియోజకవర్గాల్లో బిఈడి మరియు టెట్ అభ్యర్థులకు డీఎస్సీ కోసం ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని. పేద విద్యార్థుల తల్లిదండ్రులకు మేలు చేసిన వారవుతారని రామలింగం అన్నారు రేవంత్ రెడ్డి, ప్రభుత్వం నారాయణపేట జిల్లా పై విద్య వైద్యం పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఈ ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలకు అత్యధిక నిధులు కేటాయించి ఈ ప్రాంతం సస్యశ్యామలం చేయాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నర్సింహా, వెంకటేష్ ఉన్నారు.

## మండల అభివృద్ధికి ప్రత్యేక కృషి : జెడ్పీటిసి కెవిఎన్ రెడ్డి



**వంగూరు మేజర్‌న్యూస్ :** మండల అభివృద్ధికి అన్ని విధాల కృషి చేయనున్నట్లు మండల జడ్పిటిసి కెవిఎన్ రెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మండల పరిధిలోని కోనేటిపూర్ గ్రామంలోని శిథిలావస్థకు చేరుకున్న పాఠశాలను సందర్శించి పరిశీలించడం జరిగింది. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. మండల పరిధిలోని తిప్పారెడ్డిపల్లి కోనేటి పూర్ వెంకటాపూర్ కోనాపూర్ పోతారెడ్డిపల్లి గ్రామాలలోని పాఠశాలలు శిథిలావస్థకు చేరుకోవడం జరిగిందని వాటికి త్వరలో మరమ్మతులు చేపట్టుటకు ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. విద్యా వ్యవస్థ పై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పాఠశాల భవనాల మరమత్తులతోపాటు నూతన భవలాలను నిర్మించడం జరుగుతుందన్నారు. దీంతోపాటు విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులను కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. మండలం లో రోడ్ల విస్తరణ పనులు జరగనున్నట్లు తెలిపారు. కొండారెడ్డిపల్లి గేటు నుండి పోల్కంపల్లి వరకు సర్వారెడ్డిపల్లి గేటు నుండి కొండారెడ్డిపల్లి వరకు వంగూరు గేటు నుండి వంగూరు వరకు రోడ్డు విస్తరణ పనులతో పాటు లైటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని కెఎల్ఐ కాల్వల మరమ్మత్తులను చేపట్టి ఇరువైపులా రోడ్లను సరి చేయనున్నట్లు తెలిపారు. దీంతోపాటు మాచినేని పల్లి వెంకటాపూర్ ఉప్పల్ పహాడ్ గాజర తిప్పారెడ్డిపల్లి గ్రామాల రైతుల భూములకు సాగునీరు అందించేందుకుఅదనపు ఆయకట్టుకు కాలువల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. దీంతోపాటు పలు రంగాలలో గల సమస్యలపై దృష్టి సారించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పండిత్ రావు సీనియర్ నాయకులు పాండురంగారెడ్డి రంగారావు చిమ్ముల అల్వాల్ రెడ్డి కడారిమల్లయ్య శంకర్ యాదవ్ బొజ్జ కృష్ణారెడ్డి కడారి వెంకటయ్య గువ్వ శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
16 మార్చి 2024

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలో అభివృద్ధి పనులు చేసేందుకు వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి నిధులు మంజూరు చేసినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు షాది ఖానా భవన నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు మూడు లక్షల రూపాయలు వాల్మీకి సంఘానికి ఐదు లక్షల రూపాయలు హనుమాన్ల గడ్డ అంగన్వాడి కేంద్రానికి బాత్రూం వాటర్ ట్యాంక్ నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు బస్టాండ్ దగ్గర యూత్ బిల్డింగ్ 5 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు ఎందుకు గ్రామ కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు శివన్న ఉపాధ్యక్షుడు యూత్ అధ్యక్షుడు ఎండి బాల పి రు ఆర్టిఐ చైర్మెన్ రమేష్ చంద్రశేఖర్ మేస్త్రి బాలయ్య వాట్సప్ కూడా వెంకటయ్య శాంతయ్య శ్రీరాములు మెకానిక్ శంకర్ కృష్ణయ్య మేస్త్రి శివ ఎండి జమీర్ తెలుగు బాలయ్య శివాలు రవి నాయక్ సామెల్ టైలర్ కురుమూర్తి తదితరులున్నారు.

## కవిత అరెస్టుని తీవ్రంగా ఖండించిన...గవినోళ్ల శ్రీనివాస్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** ఈ రోజు బి ఆర్ యస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించిన నారాయణ పేట్ జిల్లా బి ఆర్ యస్ నాయకులు గవినోళ్ల శ్రీనివాస్, కేవలం రాజకీయ కక్ష తో పార్లమెంట్ ఎన్నికల వేల అరెస్ట్ చేయడం అంటే బి ఆర్ యస్ పార్టీ ని నైతకం గా దెబ్బ తీయడానికే ఇలాంటి చర్య కేంద్రం తీసుకున్నది అని గవినోళ్ల శ్రీనివాస్ అన్నారు, దేశం లో ప్రతిపక్ష పార్టీ లను నిర్వీర్యం చేయడానికి కేంద్రం అన్నీ రాష్ట లోని ప్రతిపక్ష పార్టీ లను దెబ్బ తీయడం కోసం ఇలాంటి అరెస్ట్ చేస్తున్నారు. అని ఆయన తప్పు పట్టారు. ఇది మంచి పద్దతి కాదు అని ఈ సందర్బంగా గవినోళ్ల శ్రీనివాస్ అన్నారు, ఇలాంటి బెదిరింపులకు భయపడేది లేదు, న్యాయ ప్రకారం, చట్ట ప్రకారం ఎదుర్కొని చోట బాయ్ రేవంత్, బాడ భాయ్ మోడీ కుట్రలను ప్రజలు గ్రహించాలి. సుప్రీమ్ కోర్టు లో కేసు ఉండగా ఇలా రాజ్యాంగానికి వ్యతిరేకం గా అరెస్ట్ చేయడం తప్పు, ముందుగానే కవిత పేరున విమాన టికెట్ బుక్ చేసుకొన్ని వచ్చి ముందస్తు ప్లాన్ ప్రకారం అరెస్ట్ చేయడం తప్పు అని కవిత కు పూర్తి గా ఉంటాం, ప్రజలకి అన్నీ వివరాలు అందిస్తామని. ఈ అక్రమ అరెస్ట్ కుట్రలను బయట పెడుతమని, అరెస్ట్ ని తిర్వంగా ఖండిస్తున్నమని, ఆయన తెలియేశారు.

## పరిశోధన పద్దతి పై ఎం. వి ఎస్ లో రాష్ట్ర స్థాయి కార్యశాల



**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఎం.వి.ఎస్ ఆర్ట్స్ , సైన్స్ కళాశాల (స్వయం.) లో శుక్రవారం పరిశోధన పద్ధతి – నివేదిక రూపకల్పన పై రాష్ట్రస్థాయి కార్యశాల నిర్వహించామని ప్రిన్సిపల్ డా. కె. ఏర్మావతి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యశాలతో ఆఫీలైన మరియు ఆన్లైన్ లో రాష్ట్రవ్యాప్తంగా వివిధ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విధ్యార్థులు మరియు రిసెర్చ్ స్కాలర్స్ పాల్గొన్నారు. కార్యశాలలో పాలమూరు విశ్వవిద్యాలయం పరిక్షల నియంత్రణ అధికారి డా౹౹ కె. రాజ్ కుమార్ మాట్లాడుతూ, అధ్యాపకులు మరియు విధ్యార్ధులు పరిశోధన పద్దతి పై పట్టు సాధించాలని పేర్కొన్నారు. కార్యశాలలో పాలమూరు విశ్వ విద్యాలయ బిజినెస్ మేనేజ్మెంట్ సహాయ ఆచార్యులు డా౹౹ ఎన్. ఎన్ అర్జున్ కుమార్ మాట్లాడుతూ, నివేదిక రూపకల్పన పై అవగాహన కల్పించారు. కార్యశాలకు పాలమూరు విశ్వవిద్యాలయ ఇంచార్జ్ రిజస్ట్రార్ మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యశాలలో కామర్స్ మేనేజ్ మెంట్ విభాగాధిపతి మరియు క్వాశాల కన్వినర్ బి ఈశ్వరయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా౹౹ మహమ్మద్ సులేమాన్ మరియు అధ్యాపకులు నాగరాజ చారి, ఆరిఫ్, రుక్సానా బేగం లావణ్య, రేష్మా బేగం, సరిత, బ్రమరాంబ, అఫ్రోజ్ జబీన్, రాజేష్, పాండు పాల్గొన్నారు.

# మామ చేతిలో అల్లుడు సాయన్న హత్య

### - సహకరించిన కూతురు - భార్య భర్తల మధ్య గొడవల కారణంగా హత్య
### - మృతదేహాన్ని పాతిన ప్రదేశాన్ని పరిశీలించిన డి.ఎస్.పి











**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా మామ చేతిలో అల్లుడు హత్య సంఘటన..సహకరించిన భార్య ఉదంతం చిన్న చింతకుంట మండలం కురుమూర్తి గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. మహబూబ్ నగర్ జిల్లా డి.ఎస్.పి వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలు..మూసాపేట మండలం వేముల గ్రామానికి చెందిన సాయన్న (38) తో కురుమూర్తి గ్రామానికి చెందిన డోలు వెంకటన్న కుమార్తె గాయత్రి కు గత 17 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.వీరికి ముగ్గురు సంతానం.భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి దీంతో జనవరి లో గాయత్రి పుట్టింటికి వచ్చింది. మార్చి 10న మృతుడు సాయన్న అత్తవారింటికి వచ్చి భార్యతో కలిసి ఉండగా మామ డోలు వెంకటన్న అల్లుని చూసి అగ్రహంతో కర్రతో తలపై దాడి చేయగా తీవ్ర రక్తస్రావం కాగా అక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని కూతురు గాయత్రి సహకారంతో సంచిలో మూట కట్టి ద్విచక్ర వాహనం (టీవీఎస్ ఎక్సెల్) పై శవాన్ని అల్లిపూర్ శివారు ప్రాంతంలోని ఊక చెట్టు వాగు లో గోతి తీసి శవాన్ని పూడ్చి పెట్టారు. రక్త మరకలు ఉన్న బట్టలను గ్రామ సమీపంలోని బావిలో పడేవేశారు. మరుసటి రోజు సాయన్న కనిపించడం లేదని మృతుని తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వగా మృతుని కుటుంబ సభ్యులు వెతికిన ఆచూకీ దొరకకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో మిస్సింగ్ కేసు గా నమోదు చేసుకున్నారు. మృతుని తల్లిదండ్రులు మామ, భార్యపై అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులు భార్య గాయత్రి, మామ వెంకటన్న లను తనదైన శైలిలో విచారించగా తామే హత్య చేశామని తెలిపారు. శవాన్ని ఎక్కడ పూడ్చింది పోలీసులకు తెలిపారు. దీంతో శుక్రవారం డిఎస్పి మృతదేహాన్ని పూడ్చిన ప్రదేశాన్ని పరిశీలించారు. తహసిల్దార్. సి. కృష్ణయ్య, ఇన్వెజిగేషన్ అధికారి జడ్చర్ల రూరల్ సిఐ నాగార్జున గౌడ్, స్థానిక ఎస్సై ఆర్ శేఖర్ సమక్షంలో శవాన్ని వెలికి తీసి పంచనామ నిర్వహించారు.అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించడం జరిగిందన్నారు. ఈ హత్య లో క్షుద్ర పూజలు, మూఢనమ్మకాలు ఏమీ లేవని పోలీసులు తెలిపారు.పూర్తి వివరాలు కేసు విచారణలో తెలుస్తాయని డిఎస్పి తెలిపారు.

## కాన్సిరాం ఆశయ సాధనకు కృషి చేయాలి



**పాలమూరు మేజర్ న్యూస్ :** మాన్యవార్ కాన్సిరాం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జయంతి సందర్భంగా మహబూబ్నగర్ పట్టణంలో తెలంగాణ చౌరస్తాలో మాదిగ జేఏసి జిల్లా అధ్యక్షులు బొర్రా సురేష్ ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ అన్నారు. ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాన్సిరాం జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ మాదిగ జేఏసీ చేస్తున్నటువంటి కార్యక్రమాలు మహనీయుల కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాస్తే ఆరాజ్యాంగం ద్వారా రాజ్యం తేవచ్చు అని నిరూపించిన గొప్ప మహానుభావుడు కాన్సిరాం అన్నారు. జనాభా ఎక్కువ ఉన్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి మాయావతి అనే మహిళను నాలుగు సార్లు ముఖ్యమంత్రి చేసిన ఘనత కాన్సిరాం సార్దే అని గుర్తు చేశారు. సాధన కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు కొన్ని వేల కిలోమీటర్లు భారతదేశ మొత్తం సైకిల్ యాత్ర చేస్తూ బహుజన సమాజాన్ని చైతన్య పరిచారన్నారు. కటోర శ్రమ ద్వారానే ఇది సాధ్యమైందని ఉద్యోగస్తులు యువకులు కాన్సిరాం గారి బాటలో పయనించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాదిగ జేఏ ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ జిల్లా అధ్యక్షులు బొర్రా సురేష్ గోరింటా దినేష్ భూపతి వెంకట్ మన్యం సంతోష్ కుమార్ వెంకటేష్ జయన్న చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## మక్తల్ కస్తూర్బా గాంధీ విద్యాలయానికి రెండు బీరువాలు పంపిణీ



**మక్తల్, మేజర్ న్యూస్:** యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మక్తల్ బ్రాంచ్ తరపున ఉమెన్ ఎంపవర్మెంట్ లో భాగంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మక్తల్ కి రెండు బీరువాలు డొనేట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మహబూబ్ నగర్ రీజినల్ హెడ్ ఆర్ సత్యనారాయణ ఈ సందర్భంగా హాజరై మాట్లాడుతూ పిల్లల యోగక్షేమాలు తెలుసుకొని ముఖ్యంగా బాలికలను ఉద్దేశించి బాలికలు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదిగి భావితరాలకు ఆదర్శంగా నిలవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రీజనల్ హెడ్ ఆర్ సత్యనారాయణ పి.యన్.డి చీఫ్ మేనేజర్ రఘునయ్య అదేవిధంగా పి.యన్.డి సీనియర్ మేనేజర్ క్రీతీ, మక్తల్ సీనియర్ మేనేజర్ జి మల్లికార్జున్, కస్తూర్బా గాంధీ యస్.ఓ వారి బృందం పాల్గొన్నారు.

## వివాహ మహోత్సవ సందర్భంగా పండ్లు పంపిణీ



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం పెద్ద చింతకుంట గ్రామానికి చెందిన దేవేందర్ గౌడ్ భవాని వారి ఐదవ వివాహ మహోత్సవ సందర్భంగా మరికల్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. మానవసేవే మాధవసేవ అనే సేవా భావంతో ఈరోజు మేము ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు.

## ప్రధానిమోడిరాకతో వాహనాల దారి మళ్లింపు - నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ శనివారం పబ్లిక్ సమావేశంలో పాల్గొంటున్నందున నరేంద్ర మోడీ యొక్క మీటింగ్‌కు వచ్చే వాహనదారులకు నేడుఅనగా 16.03.2024 నాడు ఉదయం 11.30 కి గౌరవనీయులైన భారత దేశ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్రమోడీ నాగర్ కర్నూల్ జిల్లాకు వస్తున్నారు కావున, మీటింగ్‌కి వచ్చే పబ్లిక్ యొక్క వాహనాల పార్కింగ్ స్థలాలు మరియు వివిధ ప్రాంతాలకు వెళ్లే మార్గాలను నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ ఈ క్రింది విధంగా సూచించారు, కావున వాహనదారులు ఇది గుర్తించుకోవాల్సిందిగా నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ తెలియజేయడమైనది. అచ్చంపేట వైపు నుండి మరియు కల్వకుర్తి నుండి వచ్చే వాహనాలకు కొల్లాపూర్ చౌరస్తా దగ్గర ఉన్న గాయత్రి హాస్పిటల్ వెనకాల మరియు సబ్ స్టేషన్ దగ్గర ఉన్న లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం దగ్గర పార్కింగ్ స్థలాలు కలవు బిజినేపల్లి నుండి మరియు తాడూర్ నుండి వచ్చే వాహనాలకు నెల్లికొండ గేట్ దగ్గర ఉన్న వ్యవసాయ మార్కెట్ నందు పార్కింగ్ స్థలం కలదు. కొల్లాపూర్ వైపు నుండి వచ్చే వాహనాలకు సఖి సెంటర్ కి మరియు టిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంమధ్య ఖాళీ స్థలంలో పార్కింగ్ కలదు. భూత్పూర్, బిజినేపల్లి నుండి అచ్చంపేట, శ్రీశైలం వైపుకు వెళ్లాలంటే నాగర్‌కర్నూల్, ట్యాంక్‌బండ్, తాడూర్, మంతటి చౌరస్తా మంతటి చౌరస్తా అచ్చంపేట ఈ రూట్‌లో వెళ్ళాలి. భూత్పూర్ , బిజినేపల్లి నుండి కల్వకుర్తికి వెళ్లాలంటే నాగర్ కర్నూల్ ,ట్యాంక్ బండ్, తాడూర్ మీదుగా వెళ్ళాలి. నాగర్ కర్నూల్ నుండికొల్లాపూర్ వెళ్ళాలంటే నాగర్ కర్నూల్ టౌన్ లో నాగనూల్ చౌరస్తా నుండి, నాగనులు గ్రామం, వనపట్ల గేట్ నుండి కొల్లాపూర్ వెళ్ళాలి. కొల్లాపూర్ నుండి నాగర్ కర్నూల్ మీదులుగా బిజినేపల్లి భూత్పూర్‌కి వెళ్లాలంటే వనపట్ల గేట్ నుండి లెఫ్ట్ తీసుకొని, నాగనులు గ్రామం, నాగనూల్ చౌరస్తా, నాగర్ కర్నూల్ బస్టాండ్ మీదుగా వెళ్ళాలి. అచ్చంపేట నుండి భూత్పూర్, మహబూబ్ నగర్‌కి వెళ్లాలంటే మంతటి నుండి తాడూరు, నాగర్ కర్నూలు బిజినపల్లి మీదుగా వెళ్లాలి. ఈ రూట్ మ్యాప్ ను ప్రజలు గమనించాలని జిల్లా ఏస్ పి ఒక ప్రకటనలో కోరారు.

## దళిత శివ స్వాములను దూసించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి : కెవిపిఎస్



**పాలమూరు మేజర్ న్యూస్ :** కోయిలకొండ మండలం కొత్తపల్లి గ్రామంలో గుడికి తాళం వేసి గుడిలోకి రానివ్వకుండా దళిత శివ స్వాములను కులం పేరుతో దూషించిన వారిపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కలెక్టరేట్ ఏవో శంకర్ కు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మండల మాణిక్యం రాజు, కెవిపిఎస్ టౌన్ అధ్యక్షులు ఏ సత్యం ఉన్నారు. శివరాత్రి సందర్భంగా శివ మాల వేసిన దళిత శివ స్వాములు మాల రాజు, బ్యాగరి రాములు, చిన్న రాములు, బ్యాగరి దాసు, మాల ఆంజనేయులు, రాములు, మార్చి 1వ తేదీన ఆంజనేయ స్వామి గుడి శివాలయం దగ్గరికి స్వాములు వారి బంధువులు ఇరుముడి విడవడానికి వెళితే అదే గ్రామానికి చెందిన ఆధిపత్య కులాల వాళ్ళు కురువ మోహన్, చెన్నయ్య, వెంకటరెడ్డి, తెలుగు ఆంజనేయులు, మున్నూరు వెంకట్ రాములు, మున్నూరు భీమిరెడ్డి లు కలిసి దళితులను గుడిలోకి రానివ్వకుండా గుడికి తాళం వేసి అవమానపరిచారు. గుడిలోకి వస్తే మా వాళ్ళు ఒక్కొక్కరి చనిపోతారని బెదిరించారు. కావున దళితులను కులం పేరుతో దూషించి గుడికి తాళం వేసి గుడ్లూరు కి రానివ్వకుండా చేసిన వారిపైన ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు జిల్లా మొత్తం ఆందోళన చేస్తామని నేషనల్ కమిషన్ ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు.

## చల్లా వంశీధర్ రెడ్డి గెలుపుకై అందరూ అహర్నిశలు కష్టపడాలి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలోని రాఘవేంద్ర కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు కాంగ్రెస్ పార్టీ పోలింగ్ బూత్ ప్రతినిధుల శిక్షణ కార్యక్రమం జరిగినది. ఇట్టి కార్యక్రమంలోమండల అధ్యక్షుడు కావలి నరహరి ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు జట్రం లక్ష్మణ్ గౌడ్ , వెంకటరామిరెడ్డి, బీసీ నాయకులు కెంచే నరేందర్, చాకలి బాబు, నవీన్ చారి, లక్ష్మీనారాయణ చారి ఉషనప్ప, నరేందర్ గౌడ్, చాకలి చిన్నప్ప,కురుమూర్తి ముదిరాజ్, పాల్గొన్నారు.

## క్రాంతి విద్యాలయం నందు ఘనంగా స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** క్రాంతి విద్యాలయము నందు స్వపరిపాలన దినోత్సవం మరియు వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులుగా హెడ్మాస్టర్ గా గౌరీ, డిఇఓగా జుబేర్, ఎంఈఓగా ప్రదీప్ మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎర్వ లక్ష్మీనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## గోపన్ పల్లి లో పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పంపిణీ - కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి



**దేవరకద్ర మేజర్ న్యూస్** దేవరకద్ర మండల పరిధిలోని గోపనపల్లి గ్రామంలో శుక్రవారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని .విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి పంపిణీ చేశారు. గోపనపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అబ్దుల్లాకు ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యార్థులకు ప్యాడ్ల పంపిణీ చేశారు విద్యార్థులు మంచి చదివి ఉన్నత స్థాయిలకు ఎదగాలని పాఠశాలకు ఉపాధ్యాయులకు పేరు తేవాలని సురేందర్ రెడ్డి కోరారు ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం : ఏ ఇ. శ్రీశైలం



**రేవల్లి మేజర్ న్యూస్ :** శనివారం సాయంత్రం 4:00 నుండి 6:00 గంటల వరకు వనపర్తి జిల్లా కేంద్రం లో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ లో వేసవి కల నేపత్యంలో వార్షిక నిర్వహణ మరమ్మత్తుల కారణంగా, రేవల్లి మండలంలోని మూడు సబ్ స్టేషన్‌లకు సంబంధించిన 33 కెవి ఫీడర్ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని,మూడు సబ్ స్టేషన్ ల పరిధిలోని అన్ని గ్రామాల,వ్యవసాయ ఫీడర్ లకు విద్యుత్ సరఫరా ఉండదని,మండలంలో నీ విద్యుత్ వినియోగదారులకు, ప్రజాకానికి మండల ఏఈ శ్రీశైలం శుక్రవారం మండల కేంద్రంలో పత్రిక ముఖంగా తెలిపారు.

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో పునరుద్ధరించాలి - వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** వాల్మీకులను ఎస్టీ జాబితాలో పునరుద్ధరించాలని వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 16 బిసి కులాల కార్పొరేషన్ల ఏర్పాటును స్వాగతిస్తున్నా మని ఆయన అన్నారు. బోయలు ఏ కుల వృత్తి లేక ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నారని, వాల్మీకి బోయలను గత ప్రభుత్వంలో కెసిఆర్ మాకు ఎస్టీ హెూదా ఖచ్చితంగా కల్పిస్తామని మమ్ములను నట్టేట ముంచారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 16 బీసీ కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిలో వాల్మీకి బోయలకు లేదని, రాష్ట్రంలోనే బీసీ కులాలలో అత్యంత వెనుకబడిన వాల్మీకి బోయలను ముఖ్యమంత్రి గుర్తించి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ ఎస్టీ హెూదా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఘనంగా శ్వేతా విద్యా మందిర్ హైస్కూల్లో స్వపరిపాలన దినోత్సవం



**కోయిల్‌కొండా మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న పారుపల్లి గ్రామపంచాయతీలోని శ్వేతా విద్యా మందిర్ హైస్కూల్లో స్వ పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థులు కలెక్టర్ చందన , సుప్రణ్య ,డీఈవోగా వైష్ణవి ,సంజీవ్, నితిన్, ఎం ఈ ఓ గా రామ్ చరణ్ ప్రిన్సిపాల్ గా హరిత ,సురేష్ ,అక్షయ ,రోహిత్ లు వ్యవహరించడం జరిగింది. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాంశాలను బోధించారు. కార్యక్రమంలో శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ నరేందర్ జి, పాఠశాల ప్రిన్సిపాల్ సుహారా ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## గూరకొండ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**మహబూబ్నగర్ మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలం గూర కొండ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులే కలెక్టర్, ఎంఈఓ, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్, ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి శభాష్ అనిపించుకున్నారు. అనంతరం పాఠశాల హెడ్ మాస్టర్ రాధికా రాణి కలెక్టర్గా బాధ్యత నిర్వర్తించిన 5వ తరగతి పల్లవి,డీఈవోగా బాధ్యత నిర్వర్తించిన సాయికుమార్,ఎంఈఓ గా బాధ్యత నిర్వర్తించిన రమ్యశ్రీ, పాఠశాల హెచ్‌ఎంగా బాధ్యతలు నిర్వర్తించిన చందన కాంప్లెక్స్ హెచ్‌ఎంగా ఖాజా పాఠ్యాంశాలు బోధించిన ఉపాధ్యాయుల్లో బెస్ట్ టీచర్స్ గా మానస,అక్షిత, ధనుష్, వైష్ణవి లకు ప్రత్యేక బహుమతులు ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు, శర్మ జ్యోతి, చంద్రకళ, భాస్కర్ పాల్గొన్నారు.

## భగవాన్ సత్యసాయి ఆశీస్సులు ఉన్నంతవరకు సేవాపథంలోనే ఉంటాను : డా.లక్ష్మీనారాయణ సాయిరాం



**మక్తల్,మేజర్ న్యూస్ :** మక్తల్ మండల కేంద్రంలో దామరగిద్ద మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన వికలాంగుడు అంజప్ప, వెంకటేష్ కుటుంబాలకు ఒక మూడు నెలలకు సరిపడే నిత్యవసర సరుకులైన బియ్యం, పప్పు, వంట నూనే, పిండి, మసాలా దినుసులు తదితర నిత్యవసర సరుకులను శ్రీ భగవాన్ సత్యసాయి సేవా సమితి, ఆధ్వర్యంలో పుట్టపర్తి సత్య సాయిబాబా ఆశీస్సులతో డా.లక్ష్మీనారాయణ సాయిరాం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవాన్ సాయిబాబా ఆజ్ఞతో ఆశీస్సులతో గత రెండు దశాబ్దాల నుండి ఆయన చూపిన మార్గంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఎంతోమంది విద్యార్థులకు పై చదువులకు సహాయపడడం, ఎన్నో రకరకాల సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నానని ఆయన ఆశీస్సులు ఉన్నంతవరకు ఈ సేవాపథంలోనే ఉంటాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో రవి కిరణ్, బాబు, విదుర్ కుమార్, వరుణ్, రామ్ కిరణ్, రాకేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనకు అండగా గద్వాలలో కొన్నసాగిన పాదయాత్ర



**గద్వాల మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య అధ్వర్యంలో రేవంతన్న "దండుగా" ప్రజాపాలనకు "అండగా" కార్యక్రమంలో భాగంగా నాగర్ కర్నూల్ పార్లమెంటరీ పరిధిలోని గద్వాల నియోజకవర్గ కేంద్రములోని అంబేద్కర్ చౌక్ నుండి జమ్మిచేడు జమ్ములమ్మ అమ్మవారి ఆలయం వరకు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ సంపత్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు మద్దతుగా గద్వాల పట్టణంలో పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్ బండారి భాస్కర్,ఓబిసి జిల్లా అధ్యక్షుడు నల్లారెడ్డి, మధుసూదన్ బాబు, ఎం.ఎ ఇసాక్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లత్తిపురం వెంకట్రామిరెడ్డి, రామలింగేశ్వర కాంళ్లే, ఎల్లప్ప, నాగేంద్ర యాదవ్, డిటిడిసి నర్సింహులు, భాస్కర్ యాదవ్, జమ్మిచేడు సురేష్, ఆనంద్, తిమోతి, నాగరాజు, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖరరెడ్డి, మహమ్మద్, టీఎన్ఆర్ జగదీష్, మనోజ్, జయకృష్ణ, దడవాయి నర్సింహులు, రాము యాదవ్,ఆనంద్ గౌడ్,ఎం.జి అంజి,రాము యాదవ్ ఆయా మండల గ్రామ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## మాస్ కాఫీయింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

### - పరీక్షల నియంత్రణ అధికారి డా రాజ్ కుమార్



**హబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్ :** పాలమూరు యూనివ ర్సిటీ పరిధిలో 7 పరీక్ష కేంద్రాలలో పీజీమొదటి సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగు తున్నాయి. శుక్రవారం పరీక్షల నియంత్రణ అధికారి, పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి, విద్యార్థులు ఏదయినా చూచి రాతలకు పాల్పడి, పట్టుపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.కంట్రోలర్ తో పాటు వైస్ ప్రిన్సిపాల్ డా కృష్ణయ్య, పీఆర్ఓ డా రవి కుమార్ ఉన్నారు.

## దేవరకద్రలో రైల్వే గేట్ అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించాలని రైల్వే జనరల్ మేనేజర్‌ని కలిసిన ఎమ్మెల్యే



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** హైదరాబాద్ రైల్వే నిలయంలో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌ని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి కలసి దేవరకద్రలో రైల్వే గేట్ ఉండటం వల్ల అండర్ పాస్ బ్రిడ్జి లేక వ్యాపారస్తులు, విద్యార్థులు, స్థానిక ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని వ్యాపారాలు మూత పడే పరిస్థితి నెలకొందని, తక్షణమే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం అందజేసిరు అనంతరం వారు కూడా సనుకులంగా స్పందించరాణి వారు తెలిపారు ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నల్లమలలో వైద్య సేవలు మెరుగుపరిచేందుకు కృషి

### - అమ్రాబాద్ ప్రభుత్వ సివిల్ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ - అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ





**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** నల్లమలలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు శు క్రవారం మధ్యాహ్నం అమ్రాబాద్ ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి హాస్పిటల్ లో రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు వైద్యులు సమయ పాలన పాటించాలన్నారు అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిదులు వైద్యులు అధికారులు సిబ్బంది ఉన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో బాలింతలు గర్భిణీలు పోషణ పక్షం వినియోగించుకోవాలి

### - మక్తల్ సెక్టార్ సూపర్వైజర్ మల్లేశ్వరి

**మక్తల్,మేజర్ న్యూస్:** మార్చి తొమ్మిది,నుండి ఇరవై మూడవ, తేదీలలో అంగన్వాడి కేంద్రాలలో ఐ.సి.డి. యస్,పిలుపులో భాగంగా పోషణ పక్షం నిర్వహించాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగానే దాసర్ దొడ్డి ఒకటి,రెండు కేంద్రాలలో పోషణ పక్షం నిర్వహిస్తూ, మక్తల్ సెక్టార్ సూపర్వైజర్ మల్లేశ్వరి హాజరై మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో సేవలు అందుకుంటున్నా లబ్ధిదారులు,జీరో నుండి ఆరు సంవత్సరాల పిల్లల వరకు, గర్భిణీలు, బాలింతలకు సేవలు అందుతున్న సందర్భంలో ఈ నెల తొమ్మిది, నుండి ఇరవై మూడు, వరకు పోషణ పక్షం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆ సందర్భంగానే దాసర్ దొడ్డి అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహిస్తున్న పోషణ పక్షంలో భాగంగా గర్భిణులు, బాలింతలు, రక్తయినతో బాధపడుతున్న గర్భిణులు, బాలింతలు, పిల్లలు పేదల మహిళల పట్ల అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బాలింతలు, గర్భిణులు అంగన్వాడి కేంద్రాలలో ఇస్తున్నటువంటి ఆహార పదార్థాలను ఒకపూట భోజనం చేస్తూ మీరు అదనపు ఆహారం కూరగాయలు, పాలు, పండ్లు తీసుకోవాలని సూచించారు. అట్లాగే అంగన్వాడి కేంద్రాల పరిధిలో జీరో నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు అంగన్వాడి సేవలు ఉపయోగించుకోవాలని, అలాగే ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు పౌష్టికారమైన బాలమృతం, గుడ్లు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు బసవలింగమ్మ, సువర్ణ, చందపూర్ అంగన్వాడి టీచర్ జయమ్మ, గర్భిణులు, బాలింతలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బీఎస్పీ, బీఆర్ఎస్ కూటమి విజయం ఖాయం : డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

### - ఎంపీగా గెలిపిస్తే పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుకనువుతా



**నాగర్‌కర్నూలు, మేజర్‌న్యూస్:** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పీ-బీఆర్ఎస్ కూటమి విజయం ఖాయమని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్ లో ఏర్పాటు చేసిన మాన్యశ్రీ కాన్షీరామ్ 90వ జయంతి సభకు ఆయనముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ తిరిగి మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందని విమర్శించారు. మోదీ పాలనలో దేశంలోని సంపద అంతా కార్పొరేట్ శక్తులకు ధారదత్తం చేస్తున్నారాని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు దోపిడీ పార్టీలని ఆరోపించారు. కేంద్రంలో బడే భాయ్ మోదీ అయితే రాష్ట్రంలో చోటే భాయ్ రేవంత్ రెడ్డి అని విమర్శించారు. బీజేపీ,కాంగ్రెస్ పార్టీలు బీసీ,ఎస్సీ,ఎస్టీ,మత మైనారిటీలకు వ్యతిరేకంగా చట్టాలు రూపొందిస్తున్నాయని విమర్శించారు. పేద వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా బీఎస్పీ అధినేత్రి కుమారి మాయావతితో కేసీఆర్ చేతులు కలిపారని తెలిపారు. బీఎస్పీ-బీఆర్ఎస్ కూటమి రాజ్యాంగాన్ని రక్షించే లౌకిక కూటమిగా అభివర్ణించారు. బీఎస్పీ కుమారి మాయావతి ఆశీర్వాదంతో బీఆర్ఎస్, బీఎస్పీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ బరిలో ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. తనను ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంత సమస్యలపై పార్లమెంటులో ప్రశ్నించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు బీఎస్పీకి ఓటేసి ఆశీర్వదించి,భారీ మెజారిటీతో ఎంపీగా గెలిపించాలని కోరారు.

## మైనారిటీ అభ్యర్థులకు ఉచిత యూపీఎస్సి కోచింగ్

**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** యూపీఎస్సి సీఎస్ఏటి-2025 పరీక్ష కోసం 2024-2025 విద్యాసంవత్సరంలో 100 మైనారిటీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ ను నిర్వహిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి యం. ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి శిక్షణకు మెదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులందరు ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోగలరని, మరియు ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన వుంటుందని, రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళ అభ్యర్థులకు 33.33% సీట్లు మరియు అన్ని రిజర్వు కేటాగిరిలలో వికలాంగులకు 5% సీట్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఆప్టిట్యూడ్ టెస్ట్ లో ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలోని సాధారాణ / ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటి అభ్యర్థులు (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, జైన్, బుద్దిస్ట్, మరియు పార్సీలు) ఈ నెల 15 నుండి 20 వరకు ఆన్లైన్ వెబ్సైట్ టి ఎం ఆర్ఈఐఎస్ తెలంగాణ అనే వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోగలరు. పరీక్ష తేది ఈ నెల 28 (ఆదివారం) సమయం: ఉదయం 10-30.ని.ల నుండి మధ్యాహ్నం 12-30.ని. ల వరకు జిల్లా కేంద్రములోగల మైనారిటీస్ రెసిడెన్సియల్ పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించబడును. కావున ఆసక్తి గల మైనారిటీ అభ్యర్థులు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగపరచుకోగలరని తెలియజేయనైనది. మరిన్ని వివరాలకు 040 -23236112 నెంబర్ లేదా వెబ్ సైట్ లో గాని సంప్రదించగలరు అని తెలిపారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, చారగాండ, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9059897456, 9440126456